# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.14.11.2025.**

**కళాశాల విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం**.

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై మరియు వాహనాధారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో ఈ రోజు బెంజ్ సర్కిల్ సమీపంలోని చైతన్య కళాశాల నందు విద్యార్థినీ విద్యార్థులతో రహదారి భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.సి.పి.గారు మాట్లాడుతూ...... .మోటార్ సైకిల్ వాహనాధారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రోడ్లు దాటే సమయంలో తప్పనిసరిగా సిగ్నల్స్ లను చూసుకోవాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, మీరందరూ భవిష్యత్తులో ఉన్నత చదువులపై ఫోకస్ చేయాలని, అందరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించేవిధంగా చూడాలని, దీనివలన ప్రమాదాలు చాలావరకు తగ్గుతాయని, రహదారి భద్రత - మనందరి బాధ్యత అని తెలియజేస్తూ, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల నుండి బెంజ్ సర్కిల్ మీదుగా ఎన్.టి.ఆర్.సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

*** * ***